RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 297 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | గురువారం 17 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### గాలిలో ఊడిపోయిన టైరు.. బోయింగ్ విమానానికి త్రుటిలో తప్పిన ప్రమాదం..

ఇరాన్‌లో బోయింగ్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. టేకాఫ్ అయిన తరవాత గాలిలో విమానం టైరు ఊడిపోయింది. మరోవైపు ఇంజిన్‌లోనూ లోపం తలెత్తింది. దీంతో బోయింగ్ 737 విమానం ఒక్కసారిగా భారీ కుదుపులకు గురైంది. ప్రయాణికులు అంతా ఆందోళన చెందారు. భయంతో కేకలు వేస్తూ ఇక ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని భావించారు. అయితే వెంటనే అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని మషద్‌కు మళ్లించి అత్యవసర ల్యాండింగ్ చేశారు. విమానం కుదుపులతో బ్యాగులు కిందపడిపోవడంతో కొందరికి ఈ ప్రమాదంలో స్వల్పగాయాలు అయ్యాయి.

### ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్యబాగ్చి, జస్టిస్ వి. మోహనా కూడా ఉన్నారు. తమపై నమోదైన ఏసీబీ కేసు చెల్లదని రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తమ పిటిషన్లలో పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఎన్నికలకు సంబంధిం చినదని, దీనిపై విచారణ జరిపే అధికారం ఏసీబీకి లేదని వారి తరఫు న్యాయవాదులు వాదించారు.

## సీఎం రేవంత్‌తో సింగపూర్ బృందం భేటీ

# సెమీకండక్టర్ల పరిశ్రమకు ఓకే!



**హైదరాబాద్, సెప్టెంబర్, 16:** తెలంగాణ రాష్ట్రంలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధుల బృందం ప్రకటించింది. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య-పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన, వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై సీఎం వారితో సుదీర్ఘంగా చర్చించారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు, రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్?గా తీర్చి దిద్దుతున్నామన్న సీఎం వివరించారు. ఇప్పటికే హార్వార్డ్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీల, వీ×, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్?ను హైదరాబాద్?లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించారని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా ప్రభుత్వం సహకరిస్తుందన్ని వివరించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబరులో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్-జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు
## కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరు పేర్లతో వేడుకలు

- కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ
- రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ
- సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు





**హైదరాబాద్, సెప్టెంబర్, 16:** హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వ హిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఇదేసమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరా బాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగేరాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రా యాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా..కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైద రాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

## అమెరికా ఒత్తిడికి

# కేంద్రం లొంగిపోయింది: ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 16:** అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే,భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చన్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు. దేశ వ్యవసాయ రంగంలో అమెరికాను ఆహ్వానించే ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌కు మోదీ ప్రభుత్వం ఒప్పుకుందని, దీంతో మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశ వ్యవసాయ రంగంలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఆధిపత్యం చెలాయించే పరిస్థితి తెచ్చారన్నారు. ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.48 లక్షల కోట్లు) విలువైన అమెరికా వస్తువులు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ఇక యూపీఐ చెల్లింపులపై చార్జీలు వసూలు చేయాలన్న నిర్ణయం కూడా ప్రభుత్వ లొంగుబాటుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సుంకాలు, వాణిజ్యం, హెచ్1బీ వీసాలు, డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోందని ఖర్గే వ్యాఖ్యానించారు. 'టారిఫ్‌లు, వాణిజ్యం, హెచ్1బీ ఇమిగ్రేష్, వీసాలు, డిజిటల్ పేమెంట్లు ఇలా అన్ని విషయాల్లో భారత్‌పై అమెరికా ఒత్తిడి బాగా పెరిగింది. దేశాన్ని అబ్ కీ బార్ ట్రంప్ సర్కారు నియంత్రిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల 140 కోట్ల మంది భారతీయులు బాధపడాల్సి వస్తోంది. హౌడీ మోదీజీ..! మీరు ఇలా లొంగిపోతూనే ఉండండి' అని ఖర్గే విమర్శించారు.

## లండన్ కు మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా

# తమిళనాడు నేత చెల్లకుమార్?



**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 16:** దేశవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణతో సహా పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌చార్జ్‌లను, అలాగే ఐదారు రాష్ట్రాలకు నూతన పీసీసీ అధ్యక్షులను నియమించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీనాక్షి నటరాజన్ ఉన్నత విద్య కోసం లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు వెళుతుండటంతో ఆమె స్థానంలో తమిళనాడు సీనియర్ నేత, మాజీ ఎంపీ డాక్టర్ ఎ. చెల్లకుమార్‌ను నియమించే అవకాశం ఉందనే వార్తలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. మీనాక్షి నటరాజన్ లండన్ లో ఉండే ఈ పది నెలల కాలం ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సి రావడంతో, క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ బాధ్యతలను మరొక సీనియర్ నేతకు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడుకు చెందిన ఈ సీనియర్ నాయకుడు 1991 (అన్నా నగర్) నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా, 1996 (టి.నగర్) అసెంబ్లీ ఎన్నికల్లో తమిళ మానిల కాంగ్రెస్ (మూపనార్ వర్గం) ఎమ్మెల్యేగా గెలిచారు. 2011లో టి. నగర్ నుంచి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణగిరి నుంచి కాంగ్రెస్ ఎంపీగా విజయం సాధించారు. గతంలో ఏఐసీసీ కార్యదర్శిగా, గోవా రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన అనుభవం చెల్లకుమార్‌కు ఉంది. గ్రౌండ్ లెవెల్ కేడర్‌తో మమేకమయ్యే సౌమ్యుడైన నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న వేళ పార్టీ-ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం సాధించేందుకు అనుభవజ్ఞుడైన నాయకుడిని ఇన్‌చార్జ్‌గా తీసుకురావాలని అధిష్ఠానం భావిస్తోంది.

## నిర్మాణాత్మక విమర్శలు

# న్యాయ వ్యవస్థకు అవసరం: సీజేఐ



న్యూఢిల్లీ, ఆగస్టు 16: పరీక్షలకు అతీతమని తప్పించుకొంటూ న్యాయ వ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని పొందలేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. బాధ్యతాయుత సంస్థగా మెలగడానికి న్యాయవ్యవస్థకు నిజాయతీతో కూడిన నిర్మాణాత్మక విమర్శలు అవసరమేనని అభిప్రాయపడ్డారు. సోమవారం ఇక్కడ ఆయన ఆరో రామ్ జఠ్మలానీ స్మారక ఉపన్యాసాన్ని ఇచ్చారు. పరీక్షలకు, ప్రశ్నలకు, అవసరమైతే విమర్శలకు కూడా కోర్టులు సిద్ధంగా ఉండాలని అన్నారు. 'ప్రజా విశ్వాసం', 'ప్రజల ఆమోదం'...ఈ రెండింటి మధ్య ఎంతో తేడా ఉందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ప్రజలకు నచ్చిన విధంగా తీర్పులు ఇవ్వడం ద్వారాగానీ, పాపులారిటీ ద్వారాగానీ న్యాయ వ్యవస్థకు చట్టబద్ధత రాదని చెప్పారు. దీనిని 'ప్రజల ఆమోదం' అని అనుకున్నా, అది ప్రజా విశ్వాసం కిందికి రాదని తెలిపారు. కేసులు ఓడిపోయిన వ్యక్తులు కూడా న్యాయ ప్రక్రియ నిజాయతీగా జరిగిందని నమ్మినప్పుడే ప్రజా విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు.

## ఓయో హోటల్‌లో గంజాయి దందా..

# రూ.9 లక్షల విలువైన 17.1 కేజీలు స్వాధీనం



**హైదరాబాద్, సెప్టెంబర్, 16:** అస్సాం నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలించి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.9 లక్షల విలువైన 17.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఓయో హైలెట్స్ హోటల్‌లో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఓయో హోటల్‌లోని గదిలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అస్సాంకు చెందిన ధీరజ్ దాస్ (39), రబాలి అలీ (25)లను అరెస్ట్ చేసిన అధికారులు.. వారి వద్ద నుంచి రూ.9 లక్షల విలువైన 17.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారుల విచారణలో నిందితులు గతంలో హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేసినట్లు వెల్లడైంది. తమకు వచ్చే జీతం సరిపోకపోవడంతో గంజాయి విక్రయాల వైపు మళ్లినట్లు అధికారులు తెలిపారు. అస్సాం నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితులకు గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తులు ఎవరు? ఈ దందా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.


## హైదరాబాద్‌లో భూగర్భ జలాల డేంజర్ బెల్స్..

# భాగ్యనగరంలో నీటి కష్టాలు తప్పవా?



**హైదరాబాద్, సెప్టెంబర్, 16:** వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నా గ్రేటర్ హైదరాబాద్ వాసులను భూగర్భ జలాల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, మరోవైపు నీటి వినియోగం భారీగా పెరగడంతో భూగర్భ జలాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టు నాటికి సగటు భూగర్భ జలమట్టం ఏకంగా 4.84 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భూగర్భ జలవనరుల శాఖ విశ్లేషణ ప్రకారం.. ఆగస్టు చివరి నాటికి గ్రేటర్ పరిధిలో సాధారణంగా 460 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 360 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 22 శాతం తక్కువ. వర్షపాతం లోటు కారణంగా నగరవాసులు తాగునీరు, ఇతర అవసరాల కోసం బోర్లపై ఎక్కువగా ఆధారపడ్డారు. ప్రభావంతో భూగర్భ జలాలు శరవేగంగా అడుగంటిపోయాయి. గతేడాది ఆగస్టులో సగటున 6.36 మీటర్ల లోతులో లభ్యమైన భూగర్భ జలాలు, ప్రస్తుతం 11.20 మీటర్ల లోతుకు పడిపోయాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, దుండిగల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ వంటి కీలక మండలాల్లో భూగర్భ జలాలు 15 నుంచి 20 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి.

## అరేబియా సముద్ర జలాల్లో ఢీకొన్న పాక్, భారత నౌకలు



న్యూఢిల్లీ: అంతర్జాతీయ సముద్ర జలాల్లో ఇండో, పాక్ నౌకలు ఢీకొన్నాయి ఈ ఘటనపై ఇవాళ భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ నౌకాదళ వ్యవహారం ఆమోదయోగ్యంగా లేదని, దాని ప్రవర్తన ప్రొఫెషనల్‌గా లేదని భారత్ పేర్కొన్నది. పాకిస్థాన్ దౌత్యవేత్తకు భారత్ సమన్లు జారీ చేసింది. భారతీయ నేవీ నౌకను పాక్ నేవీ నౌక ఢీకొన్నట్లు విదేశాంగ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన అంతర్జాతీయ జలాల్లో జరిగినా, భారతీయ నౌకకు డ్యామేజ్ జరగలేదని, కానీ పాకిస్థాన్ నౌకాదళ ప్రవర్తన సరిగా లేదని భారత్ పేర్కొన్నది. 1991 నాటి నౌకావిన్యాసాల అగ్రిమెంట్‌లోని ఆర్టికల్ 10 ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు అవుతుందని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకనలో తెలిపింది. గత రాత్రి అరేబియా సముద్రంలో ఈ ఘటన జరిగినట్లు విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థానీ విదేశాంగ శాఖకు ఈ విషయాన్ని చేరవేసినట్లు భారత్ తెలిపింది. పాక్ మిలిటరీ యూనిట్లు అన్నీ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచన చేసినట్లు చెప్పారు. పాకిస్థాన్ విదేశాగ శాఖ ముందు నిరసన వ్యక్తం చేయాలని ఇస్లామాబాద్‌లోని భారత ఎంబసీకి చెప్పినట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొన్నది.


# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు..!

'అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేశాడే గంగరాజు' అన్న నానుడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌ను చూసిన తెలుగు ప్రజల మనస్థితిని అచ్చుగుద్దినట్లుగా ప్రతిబింబిస్తోంది. ఆశలు, హామీలు, మాటల మాయాజాలం మధ్య చివరికి చేతిలో మిగిలిందేమిటంటే.. నిర్లక్ష్యం, వివక్ష, ప్రాంతీయ అన్యాయం. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో దేశ అభివృద్ధి పేరుతో రంగరించిన గణాంకాల మధ్య, రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలు మాత్రం పూర్తిగా అదృశ్యం అయ్యాయి.. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న రాజకీయ వైఖరికి స్పష్టమైన ప్రతిబింబం. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకారం లభించలేదు.అలాగే 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు.. ఇక ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్స్, అంతర్గత జల మార్గాలు, సెమీకండక్టర్‌ల అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు.. సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో సైతం రాష్ట్రానికి చోటు కల్పించలేదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% ఆర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించు కోలేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 ఓచి దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెవరేజ్ వర్క్సుకు) ప్రత్యేక గ్రాంట్‌తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కకపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు. డేటా సెంటర్ టాక్స్ హాలిడే పేర 2047 వరకూ ఆదానికి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్)కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా రైడెన్ ఇన్ఫోటెక్‌కు చేకూరనుంది. గంగవరం పోర్ట్, సాగర్‌మాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాతి వ్యాపారి మిట్టల్ (మెటల్స్/)గ్ ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్, రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు.. రేర్ ఎర్త్ మినరల్స్ (4 రాష్ట్రాలకు ?8,200 కోట్లు) ఆంధ్రాలో ఆదాని గ్రూప్ (శ్రీకాకుళం)- బీచ్ సాండ్ మినరల్స్ (గార్నెట్, మోనాజైట్) మైనింగ్ అదానీ ఒ స్పైస్‌న్యూ జేవీ ద్వారా కార్యకలాపాలు.. ఇంతకుముందు తెలుగు వారి చేతిలో ఉండేది. ఇప్పుడు దీనిని ఆపేశారు. రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రసక్తి లేదు.. అయితే ముంబై నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వేసే హై స్పీడ్ రైల్వే నెట్వర్క్‌లో ఆంధ్రప్రదేశ్ కూడా మధ్యలో ఉంది కాబట్టి బడ్జెట్ కేటాయింపుల్లో ఉంది. ఇక బుల్లెట్ ట్రైన్, ముంబై-అహ్మదాబాద్, ఢిల్లీ-వారణాసి, చెన్నై-మైసూరు మాత్రమే ప్రస్తావించారు..వారి సొంత రాష్ట్రాలకు 15 వేల కోట్ల రూపాయలు పైగా పెంచారు.. ఇక విశాఖ, హైదరాబాద్ విజయవాడ ప్రాజెక్టుల ఊసే లేదు.. తెలంగాణకు ఒక జాతీయ హోదా ప్రాజెక్టు గత 12 ఏళ్లలో కేటాయించలేదు. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ యువత పారిశ్రామిక మార్పుకు పెద్ద ఉపయోగం లేదు. స్పెషల్ స్టేటస్, ఇండస్ట్రియల్ ప్యాకేజీలు లేవు. అదానీ, మెటల్స్ వంటి పెద్ద కార్పొరేట్లకు మాత్రమే పరోక్ష ఇన్సెంటివ్స్.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించు కోలేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 ఓచి దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెవరేజ్ వర్క్సుకు) ప్రత్యేక గ్రాంట్‌తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కకపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

## మరో 100 నగరాలకు 'ఉబెర్ బైక్' సేవలు




దేశంలోని చిన్న పట్టణాలు, నగరాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలను భర్తీ చేసుకునేందుకు రైడ్-హెయిలింగ్ దిగ్గజం 'ఉబెర్' విస్తరణ ప్రక్రియ చేపడుతోంది. ప్రధానంగా, టైర్-2, టైర్-3 మార్కెట్లలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకునేందుకు ఉబెర్ తన టూవీలర్ సేవలు 'ఉబెర్ బైక్'ను దేశవ్యాప్తంగా మరో 100 నగరాలకు విస్తరించింది. దీంతో 18 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోని మొత్తం 220కి పైగా నగరాల్లో ఉబెర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇరుకైన రోడ్లు, తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, తక్కువ ప్రయాణ దూరాలు ఉండే ఈ చిన్న పట్టణాల్లో కాలేజీలు, ఆఫీసులకు ఒంటరిగా వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని కంపెనీ "బైక్-ఫస్ట్" వ్యూహాన్ని అమలు చేస్తోంది. భవిష్యత్తులో గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న 'భారత్' వినియోగదారుల వైవిధ్యమైన అవసరాలను తీర్చడమే ఈ విస్తరణ ప్రధాన ఉద్దేశమని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పలు రాష్ట్రాల్లో బైక్ ట్యాక్సీలకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలలో అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ, ఉబెర్ స్థానిక చట్టాలకు కట్టుబడి ఉంటూనే ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోంది. ప్రస్తుతం 20 లక్షలకు పైగా యాక్టివ్ వినియోగదారులు ఉన్న భారత మార్కెట్లో కేవలం బైక్‌లకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో ఆటోలు, మెట్రో టికెటింగ్, ఇంటర్-సిటీ బస్సు సేవలను సైతం ఒకే యాప్ ప్లాట్‌ఫామ్‌లోకి ఏకీకృతం చేయాలని ఉబెర్ భావిస్తోంది. కస్టమర్ల ప్రయాణ అవసరాలన్నింటికీ సింగిల్-క్లిక్ పరిపరిష్కారం అందించడమే తమ తుది లక్ష్యమని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

## సోలార్, బ్యాటరీ స్టోరేజ్ రంగాల్లోకి సుజ్లాన్ ఎనర్జీ ఎంట్రీ...

ప్రముఖ విండ్ టర్బైన్ తయారీ సంస్థ సుజ్లాన్ ఎనర్జీ, తన సాంప్రదాయ వ్యాపార శైలికి స్వస్తి పలుకుతూ పూర్తిస్థాయిలో పునరుత్పాదక ఇంధన విభాగంలోకి మారేందుకు 'సుజ్లాన్ 2.0' వ్యూహాన్ని ప్రకటించింది. మార్కెట్‌లో నిరంతరాయమైన, నమ్మకమైన క్లీన్ ఎనర్జీకి పెరుగుతున్న డిమాండ్‌ను అందుకోవడానికి సుజ్లాన్ ఎనర్జీ తన వ్యాపారాన్ని ఆర్ఈ టెక్, ఆర్ఈ డెవ్‌కో, ఆర్ఈ ప్రాజెక్ట్స్, ఆర్ఈ అసెట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ఏఎంఎస్) నాలుగు ప్రధాన విభాగాలుగా పునర్వ్యవస్థీకరించింది. ఇకపై కేవలం టర్బైన్ల తయారీకే పరిమితం కాకుండా పవన, సౌర, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను (బీఈఎస్ఎస్) అనుసంధానిస్తూ 'హైబ్రిడ్', 'ఫర్మ్ అండ్ డిస్పాచబుల్ రిన్యూవబుల్ ఎనర్జీ' (ఎఫ్‌డీఆర్ఈ) ప్రాజెక్టులను చేపట్టనుంది. భూసేకరణ, గ్రిడ్ అనుమతులు సాధించడం నుండి ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ వరకు అన్ని సేవలను ఒకే చోట అందించడం ద్వారా ఆస్తులపై తక్కువ భారం వేస్తూ లాభదాయకతను పెంచుకోవడమే కంపెనీ ప్రధాన లక్ష్యమని సీఈఓ అజయ్ కపూర్ తెలిపారు. మరోవైపు, 2030 నాటికి దేశ సౌర విద్యుత్ కాకుండా ఇతర విభాగాల్లో గరిష్ట డిమాండ్‌ను తీర్చడానికి 130 గిగావాట్ కంటే




ఎక్కువ పవన విద్యుత్ సామర్థ్యం అవసరమవుతుందని సుజ్లాన్ అంచనా వేస్తోంది. ఈ క్రమంలో భూసేకరణ, గ్రిడ్ కనెక్టివిటీ వంటి మౌలిక సవాళ్లను తమ 'ఆర్ఈ డెవలప్‌మెంత్ కంపెనీ' విభాగం ద్వారా ముందస్తుగానే పరిష్కరించి, సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను డెవలపర్లకు అందించాలని కంపెనీ భావిస్తోంది. దీంతో పాటు, తమ కార్యకలాపాలు, నిర్వహణ (ఓఅండ్ఎం) విభాగాన్ని డిజిటల్-ఫస్ట్ ప్లాట్‌ఫారమ్‌గా మార్చడం ద్వారా స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్‌ను అభివృద్ధి చేయనున్నట్టు కంపెనీ వెల్లడించింది.

## మార్కెట్ల ఆల్‌టైమ్ జోరు.. 24,770 దాటిన నిఫ్టీ.. 544 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్




దేశీయ స్టాక్ మార్కెట్లుభారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పడిపోవడం, విదేశీ ఇన్వెస్టర్లు మళ్ళీ కొనుగోలు బాట పట్టడం, సానుకూల గ్లోబల్ సంకేతాలు మార్కెట్లకు బలమైన ఊపునిచ్చాయి.వారంలో మొదటి ట్రేడింగ్ రోజైన దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పడిపోవడం, విదేశీ ఇన్వెస్టర్లు మళ్ళీ కొనుగోలు బాట పట్టడం, సానుకూల గ్లోబల్ సంకేతాలు మార్కెట్లకు బలమైన ఊపునిచ్చాయి. ఇవాళ్టి మార్కెట్లో హైలెట్ ఏంటంటే.. ఆఖరి 5 నిమిషాల్లో చోటుచేసుకున్న బలమైన కొనుగోళ్లతో నిఫ్టీ రోజులోనే గరిష్ఠ స్థాయి వద్ద ముగియడం విశేషం.

## ఏఐతో ఉద్యోగాలకు ముప్పు తక్కువే..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ భయాలను రేకెత్తిస్తున్నప్పటికీ, భారత కార్మిక శక్తిపై దీని ప్రభావం చాలా పరిమితంగానే ఉంటుందని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ స్పష్టం చేసింది. దేశంలో సుమారు 40 శాతం కార్మిక శక్తి నిర్మాణం, రిటైల్ వంటి శారీరక, యాంత్రిక పనుల్లో ఉండటంతో ఏఐ వల్ల వీరికి పెద్దగా ముప్పు లేదని గోల్డ్‌మన్ శాక్స్ చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ శాంతను సేన్‌గుప్తా తెలిపారు. అయితే పోస్టల్, టెలికాం, ఐటీ సేవలు, ముఖ్యంగా కాల్-సెంటర్ ఉద్యోగాల్లో కొన్ని మార్పులు తప్పవని హెచ్చరించారు. పశ్చిమాసియా సంక్షోభం, చమురు దిగుమతుల భారం ఉన్నప్పటికీ భారత ఆర్థికవ్యవస్థ అద్భుతమైన వృద్ధిని కనబరుస్తుండటం విశేషం. రిండంకెల జీఎస్టీ వసూళ్లతో దేశీయ డిమాండ్ బలంగా ఉందని సేన్‌గుప్తా వివరించారు.




## గ్యాస్ వినియోగదారులకు భారీ ఊరట.. కేంద్రం కొత్త గ్యాస్ పథకం

కేంద్ర ప్రభుత్వం కొత్త గ్యాస్ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా దేశంలో గ్యాస్ నిల్వలను పెంచనుంది. గ్యాస్ సరఫరాకు ఇకపై అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టింది. ఈ మేరకు కంపెనీలకు కొత్త లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో గ్యాస్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కొత్త ఎల్పీజీ పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం ద్వారా దేశంలో ఎల్పీజీ గ్యాస్ ఉత్పత్తిని పెంచేలా చర్యలు చేపట్టనుంది. గ్యాస్ దిగుమతులకు సంబంధించి విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశంలో ఉత్పత్తిని పెంచడమే ఈ పథకం లక్ష్యం. ఇందులో భాగంగా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఎల్పీజీ గ్యాస్ ఉత్పత్తిపై 21 రిఫైనరీలు, అప్‌స్ట్రీమ్ కంపెనీలకు టార్గెట్ విధించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ గ్యాస్ ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. దీని వల్ల భారత్ విదేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. భారత్ ఇప్పటివరకు గ్యాస్ కోసం విదేశాలపై ఎక్కువ ఆధారపడుతుంది. ఇతర దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. దీని వల్ల అంతర్జాతీయంగా యుద్ధాలు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పుడు సరఫరా వ్యవస్థ నిలిచిపోవడం వల్ల దేశంలో గ్యాస్ నిల్వలు తగ్గిపోతున్నాయి. దీని వల్ల గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు



ఎదురవుతున్నాయి. ఇటీవల అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల హర్ముజ్ జలసంధి మూతపడటంతో దేశంలో గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తాయి. దీని వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయంగా సంఘర్షణలు ఏర్పడినప్పుడు దేశంలో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రచించింది. అందులో భాగంగా కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కొత్త లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రస్తుతం దేశంలో రోజువారీ గ్యాస్ వినియోగం 91 వేల టన్నులుగా ఉంది. కంపెనీలు రోజుకు 63,180 టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం పెట్టగా.. ఇది 70 శాతానికి సమానం. దీని వల్ల సంక్షోభ సమయంలో అదనపు నిల్వలు ఉంటాయి. గల్ఫ్ దేశాల నుంచి భారత్ ఎక్కువగా ఎల్పీజీని దిగుమతి చేసుకుంటుంది. ఈ దేశాల నుంచి 90 శాతం దిగుమతి చేసుకుంటుంది. దీంతో ఇటీవల గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో దేశంలో గ్యాస్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడ్డాయి. ఇది 70 శాతానికి సమానం. దీని వల్ల సంక్షోభ సమయంలో అదనపు నిల్వలు ఉంటాయి. గల్ఫ్ దేశాల నుంచి భారత్ ఎక్కువగా ఎల్పీజీని దిగుమతి చేసుకుంటుంది. ఈ అనుభవంతో దేశంలోనే గ్యాస్ ఉత్పత్తిని పెంచుకోవాలనే నిర్ణయానికి కేంద్రం వచ్చింది. ఇందులో భాగంగా కంపెనీలకు కొత్త లక్ష్యాన్ని నిర్దేశించింది.

## తప్పుదోవ పట్టించే లేబుళ్లపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా





తప్పుదోవ పట్టించే లేబుళ్లు, ట్రేడ్‌మార్క్‌లపై ఎఫ్ఎస్ఎస్ఏఐ చర్యలు మొదలుపెట్టింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నోటీసుల తర్వాత ఆరు ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు (ఎఫ్‌బీఓలు) వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాయి. ఇందులో తప్పుదోవ పట్టించే లేబుల్ క్లెయిమ్‌లను తొలగించడం, ఉత్పత్తి ప్యాకేజింగ్‌ను మార్చడం, తప్పుదారి పట్టించే ట్రేడ్‌మార్క్‌లను సవరించడం వంటి చర్యలు ఉన్నాయి. లివ్యోర్ వెంచర్స్ తన 'లివ్యోర్ రోస్టెడ్ ఎడమామే బీన్స్'పై ఉన్న 'వీగన్', 'హెల్తీ' క్లెయిమ్‌లను ఉపసంహరించుకుంది. నిబంధనలపై అవగాహన లేకపోవడంతో ఈ క్లెయిమ్‌లు పొరపాటున లేబుల్‌పై ముద్రించామని కంపెనీ వివరణ ఇచ్చింది. తప్పును అంగీకరించి, క్షమాపణ చెప్పడంతో పాటు పాత ప్యాకేజింగ్‌ను తొలగించి కొత్త లేబుళ్లను తీసుకొచ్చే ప్రక్రియను ప్రారంభించింది. హానెస్ట్ ఇన్నోవేషన్స్ ఫర్ యు, హీలియోస్టోన్ స్పెషాలిటీస్ కూడా తప్పుదోవ పట్టించే ట్రేడ్‌మార్క్‌లను మార్చాయి.

ఇతర కంపెనీలూ తమ ఉత్పత్తులు, లేబుళ్లపై మార్పులు చేశాయి. రాజస్థాన్ ఆగ్రో అండ్ జనరల్ ఇండస్ట్రీస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసుకు స్పందిస్తూ తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌లను తొలగించింది. ఐయోటా నానోటెక్నాలజీ లేబుల్‌పై ఉన్న తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌లను తొలగించి, ప్రమాణాలకు అనుగుణంగా లేని నీటి ఉత్పత్తిని నిలిపివేసింది.

పంచమూర్తి ఇండస్ట్రీస్ తన ఎలక్ట్రోలైట్ డ్రింక్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించింది. ఆహార ఉత్పత్తులపై వినియోగదారులను తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌లు, లేబులింగ్ ఉల్లంఘనలపై గత కొన్ని నెలలుగా ఎఫ్ఎస్ఎస్ఐ తన పర్యవేక్షణను పెంచింది. ఇందులో ఎనర్జీ డ్రింక్ తయారీదారులు, మద్యం తయారీ సంస్థలపైనా చర్యలు ఉన్నాయి.

## స్మార్ట్‌ఫోన్ తయారీలోకి ఆంబర్ ఎంటర్‌ప్రైజెస్




దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో బలమైన ముద్ర వేస్తున్న ఆంబర్ ఎంటర్‌ప్రైజెస్, ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌ఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్ మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. ప్రముఖ చైనా బ్రాండ్లు ఒప్పో, వన్‌ప్లస్, రియల్‌మీ స్మార్ట్‌ఫోన్లను తయారు చేయడానికి ఒప్పో మొబైల్స్ ఇండియాతో ఆంబర్ ఒక ప్రత్యేక తయారీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సహకారంలో భాగంగా 2027, మార్చి త్రైమాసికంలో ట్రయల్ ప్రొడక్షన్ ప్రారంభించి, 2027-28 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి పూర్తి స్థాయి కమర్షియల్ ఉత్పత్తిని మొదలుపెట్టాలని కంపెనీ లక్ష్యంగా ఉంది.

కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి సంవత్సరంలో సుమారు 80 లక్షల స్మార్ట్‌ఫోన్లను, రెండో సంవత్సరంలో ఆ సంఖ్యను 1.5-1.6 కోట్ల యూనిట్లకు రెట్టింపు చేయాలని ఆంబర్ వెల్లడించింది. ఈ కొత్త విభాగం కోసం ప్రత్యేకంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌ను కూడా నియమించి, ఉత్పాదకతను దశలవారీగా పెంచనున్నట్టు కంపెనీ పేర్కొంది. భారత మార్కెట్‌లో వివో, ఒప్పో గ్రూప్ బ్రాండ్లు బలమైన వాటాను కలిగి ఉన్నప్పటికీ, రెగ్యులేటరీ, పన్నుపరమైన సవాళ్ల కారణంగా ఇవి స్థానిక తయారీ భాగస్వాముల (అసెట్-లైట్ మోడల్) పై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంబర్ ఎంట్రీ ఆ బ్రాండ్లకు పెద్ద ఊతమివ్వనుంది. అయితే, రాగి ధరలు భారీగా పెరగడంతో తమ బేర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ) వ్యాపారంలో మార్జిన్లపై కొంత ఒత్తిడి పడుతున్నట్లు ఆంబర్ తెలిపింది. ఈ సహకారంలో భాగంగా 2027, మార్చి త్రైమాసికంలో ట్రయల్ ప్రొడక్షన్ ప్రారంభించి, 2027-28 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి పూర్తి స్థాయి కమర్షియల్ ఉత్పత్తిని మొదలుపెట్టాలని కంపెనీ లక్ష్యంగా ఉంది.

కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి సంవత్సరంలో సుమారు 80 లక్షల స్మార్ట్‌ఫోన్లను, రెండో సంవత్సరంలో ఆ సంఖ్యను 1.5-1.6 కోట్ల యూనిట్లకు రెట్టింపు చేయాలని ఆంబర్ వెల్లడించింది. ఈ కొత్త విభాగం కోసం ప్రత్యేకంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌ను కూడా నియమించి, ఉత్పాదకతను దశలవారీగా పెంచనున్నట్టు కంపెనీ పేర్కొంది. భారత మార్కెట్‌లో వివో, ఒప్పో గ్రూప్ బ్రాండ్లు బలమైన వాటాను కలిగి ఉన్నప్పటికీ, రెగ్యులేటరీ, పన్నుపరమైన సవాళ్ల కారణంగా ఇవి స్థానిక తయారీ భాగస్వాముల (అసెట్-లైట్ మోడల్) పై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఈ వ్యయ భారాన్ని క్రమంగా వినియోగదారులకు మళ్లిస్తున్నామని, భవిష్యత్‌లో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 2029-30నాటికి సొంతంగా సీసీఎల్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది.

# సాంపల్లి సర్పంచ్ భర్తకు జరిమానా

**- టేకు చెట్లు తొలగించిన కేసు అటవీశాఖ అధికారులు నిర్ణయం**

**- డిచ్‌పల్లి మండలంలో విచిత్ర ఘటన**

**డిచ్‌పల్లి సెప్టెంబర్ 16 ( ప్రజా గళం )**అధికార దాహంతో ఎలాంటి అనుమతి, నోటీసు ఇవ్వకుండా టేకు చెట్లకు జేసీబీతో తొలగింపజేసిన కేసులో డిచ్ పల్లి మండలం సాంపల్లి సర్పంచ్ సంధ్య భర్త మాసూరి ప్రశాంత్ కు అటవీశాఖ అధికారులు జరిమానా విధించడం గమనార్హం. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, చెట్లను తొలగిస్తే జరిమానా తప్పదని ప్రచారం చేయాల్సిన సర్పంచ్ భర్తకు జరిమానా పడటం డిచ్‌పల్లి మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**అసలేం జరిగింది?**

సాంపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనుల నిమిత్తం జేసీబీతో తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన అంతరెడ్డి నర్సయ్య తన ఇంటి పక్కన చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న టేకు వనంపై పడ్డారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే, గ్రామ సర్పంచ్ భర్త ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సమక్షంలో 12 టేకు చెట్లను జేసీబీతో తొలగించారని బాధితుడు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

**నేరుగా డీఎఫ్‌వో కు ఫిర్యాదు!**

ఏళ్ల తరబడి మురిపెంగాపెంచుకున్న టేకు చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అంతరెడ్డి నర్సయ్య నేరుగా జిల్లా ఫారెస్ట్ అధికారి(ఊఫీూ)కి ఫిర్యాదు చేశాడు. తాను చాలా ఏళ్లగా పెంచుకుంటున్న టేకు చెట్లను సర్పంచ్ భర్త మాసూరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సమక్షంలో జేసీబీ సహాయంతో తొలగించారని, చెట్లు తొలగించే క్రమంలో తనకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వలేదని, ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శి నాగేంద్రను సంప్రదిస్తే వివరణ ఇవ్వలేదని, వాల్టా చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు అంతరెడ్డి నర్సయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఎఫ్‌వో కు అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఇందల్వాయి ఎఫ్ఆర్‌వో రవి భట్ ఆదేశంతో అటవీ శాఖ రేంజ్, బీట్ అధికారులు సాంపల్లికి వెళ్లి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.

**రూ. 13 వేల జరిమానా**

అనుమతి లేకుండా, వ్యక్తిగతంగా పెంచుకుంటున్న చెట్లను తొలగించడం చట్టరీత్యా నేరమని తేలడంతో.. సాంపల్లి సర్పంచ్ భర్త ప్రశాంత్‌కు రూ. 13,325 జరిమానా విధిస్తూ అటవీ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ కేసులో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర పేరును ప్రస్తావించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చెట్లు తొలగింపు ఘటన జూలై నెలలో జరగడంతో అప్పుడే ఫిర్యాదు చేసినప్పటికీ అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టకుండా తీవ్ర కాలయాపన చేశారని బాధితుడు నర్సయ్య వాపోతున్నాడు. అధికారం ఉంది కదా అని...గ్రామంలో ఏం చేసినా చెల్లుతుంది' అనుకునే సర్పంచ్




భర్తకు, అటవీ శాఖ విధించిన ఈ జరిమానా ఒక గట్టి హెచ్చరిక అని గ్రామస్తులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టినా చెట్లు అడ్డొస్తే అటవీశాఖ అనుమతి తీసుకోవాలనే కనీస స్పృహ లేకపోవడం విడ్డురమని సాంపల్లి గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## ధర్మారంలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసిన సర్పంచ్ సుండు కిషన్....



**ఎడపల్లి,సెప్టెంబర్ 16: (ప్రజా గళం)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో సర్పంచ్ సుండు కిషన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రజా పంపిణి ద్వారా పేదలకు ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణి చేస్తోంది అని,ఇందులో ప్రధానంగా బియ్యం పేదలు లబ్ధిపొందుతున్నారాని సర్పంచ్ తెలిపారు.ప్రభుత్వం కొత్తగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు తమ గ్రామానికి సుమారు 250 రేషన్ కార్డులు వచ్చాయాని అన్నారు.ఈ సందర్భంగా రేషన్ వినియోగదారులకు వారి పేర్ల ఆధారంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేస్తామని సర్పంచ్ సుండు కిషన్ తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ దినేష్ కుమార్,కార్యదర్శి గంగాధర్,జిపిఓ నర్సయ్య,బిఎల్ఓ వెంకగౌడ్,వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించకుంటే ఖబడ్దార్

**- రైస్ మిల్లర్స్ ను హెచ్చరించిన డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి - రైతులు ఆందోళన చెందవద్దు**


**- ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ**

**నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 16 ( ప్రజాగళం )** రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేసే విధంగా సమ్మె చేపట్టిన రైస్ మిల్లర్ లు ఖబర్దార్ అంటూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి హెచ్చరించారు. వెంటనే తమ సమ్మెను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా రైస్ మిల్లర్లు సమ్మె చేపట్టడం సరైనది కాదని ప్రభుత్వానికి కట్టవలసిన బకాయిలు తమ మీదనే ఉంచుకొని ప్రభుత్వానికి బకాయిలు కట్టకపోవడం సరైంది కాదని అన్నారు. ఈనెల 31వ తేదీలోపు రైస్ మిల్లర్లు తమ సమ్మెను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు పార్టీలకతీతంగా తమ రైస్ మిల్లర్ల ఎదుట ధర్నాలకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు.జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళన గురికా వద్దని ఖరీఫ్



సీజన్లో పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి 400 కోట్లు బకాయిలు పడ్డారని వాటిని యుద్ధ ప్రాతిపదికన చెల్లించేందుకు ప్రభుత్వ విసులుబాటు కలిపిస్తుందన్నారు రైస్ మిల్లర్లు దాని గురించి ఆలోచించకుండా ధర్నాలు సమ్మెలు చేపట్టడం సరైనది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా రైస్ మిర్రర్లు దోచుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నారని అన్నారు బకాయిలు చెల్లించని ప్రతి రైస్ మిల్లర్ ప్రభుత్వం వెసులుబాటు కలిగించిన విధంగా బకాయిలు చెల్లించాలని తెలిపారు మీడియా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, మోహన్ రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నిఘా నేత్రం):** మన శరీరంలో కీలకమైన అవయవాల్లో కిడ్నీలు ముఖ్యమైనవి. రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం, నీరు--లవణాల సమతుల్యతను కాపాడడంలో కిడ్నీలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అందువల్ల కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.ప్రతిరోజూ తగినంత నీరు తాగడం, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తగ్గించడం, తాజా పండ్లు--కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. జంక్ ఫుడ్, అధికంగా



ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర కలిగిన పానీయాలను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం కూడా కిడ్నీల ఆరోగ్యానికి దోహదపడుతుంది.అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు కిడ్నీలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి. వైద్యుల సలహా లేకుండా నొప్పి నివారణ మందులను తరచుగా తీసుకోకూడదు. మూత్రంలో మార్పులు, కాళ్లు లేదా ముఖంలో వాపు, అసాధారణమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.ఆరోగ్యకరమైన ఆహారం, తగినంత నీరు, క్రమం తప్పని వ్యాయామం, అవసరమైన వైద్య పరీక్షలతో కిడ్నీలను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు షబానా యాస్మిన్, ఫ్రీలన్స్ జర్నలిస్ట్.

# గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- డీజే లను ఉపయోగిస్తే చర్యలు తప్పవు**

**- సమన్వయ సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి**

**నందిపేట్ సెప్టెంబర్ 16 ( ప్రజా గళం)** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకునేలా మండలి నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లను ఉపయోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నందిపేట్ మండలంలోని గణేష్ మండప నిర్వాహకుల తో సమన్వయ సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్మూర్ ఏసీపీ .వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నిమజ్జన వేడుకల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.డీజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని స్పష్టం చేశారు. మండపాల వద్ద రాత్రి సమయంలో తప్పనిసరిగా నిర్వాహకులు అందుబాటులో ఉండాలని, మండపాల




వద్ద ఫైర్ సేఫ్టీ కోసం ఇసుక బకెట్ లు, డ్రమ్ లలో నీరు ఉంచుకోవాలని తెలిపారు, డీజే లను ఎవరైనా వాడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశం లో ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, నందిపేట ఎస్సై వినయ్, ఎంపీడీవో నందిపేట్ విద్యుత్ శాఖ ఏడి , ఏఇ ,ఆర్ఐ లు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, అన్ని గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ధర్మారంలో హనుమాన్ మందిరానికి దూప,దీపా,నైవేద్యానికి భూమి విరాళం ఇచ్చిన దాతలు....

**- సర్పంచ్ సుండు కిషన్ వెల్లడి....దాతలను అభినందించిన సర్పంచ్,దాతలకు ఘనంగా సన్మానం...**

**ఎడపల్లి,సెప్టెంబర్ 16:(ప్రజా గళం)**ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలోని హనుమాన్ ఆలయానికి దూప,దీపా,నైవేద్యం కోసం గ్రామానికి చెందిన దాతలు తనకున్న భూమిని దానం(విరాళం)గా గా ఇవ్వడం అభినందనీయం అని స్థానిక సర్పంచ్ సుండు కిషన్ అన్నారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దాతలు బండారి గంగామణి,వారి అన్నదమ్ముళ్లు బేగరి సాయిలు,బేగరి కోటేశ్వర్,బేగరి వరప్రసాద్ లు కలిసి ఏకభిప్రాయంతో ఆరు గుంటల భూమిని గ్రామంలోని హనుమాన్ మందిరానికి దానం ఇవ్వడం జరిగింది అని అయన తెలిపారు.గ్రామ పెద్దల సమక్షంలో భూమిని హనుమాన్ ఆలయానికి విరాళం గా ఇస్తున్నామని రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరి గింది అని సర్పంచ్ సుండు కిషన్ అన్నారు.ఈ సంద ర్భంగా హనుమాన్ మందిరంలో ఆంజనేయ స్వామి వారికి దూప,దీప,నైవేద్యం పెట్టడానికి భూమి దానం చేయడం,పట్ల దాతలకు భగవంతుడి ఆశీస్సులు,ఎల్ల ప్పుడు ఉండాలని,వారి కుటుంబం,సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్నీ కోరుకుంటున్నట్లు సర్పంచ్ కిషన్ తెలిపారు.అంతకు ముందు దాతలను సర్పంచ్





శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దినేష్ కుమార్,వార్డు సభ్యులు భూమయ్య,శకుంతల,గ్రామ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి సాలూరు సాయిలు, గ్రామ పెద్దలు బాల గౌడ్, అబ్బయ్య,కమ్మరి సంజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంతాల ఆధారంగానే పదవులు

**న్యూఢిల్లీ:** భారత రాజకీయాల్లో వారసత్వం, కుటుంబ నేపథ్యం అనేది నాయకత్వ అర్హతగా మారిన తరుణంలో, భారతీయ జనతా పార్టీ మాత్రం కింది స్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకుడిగా ఎదిగే సిద్ధాంతానికే మొగ్గు చూపుతోంది. ఇటీవల ప్రకటించిన పార్టీ కొత్త జాతీయ కార్యవర్గంలో సైతం ఈ తరహా క్యాడర్-బేస్డ్ లీడర్‌షిప్‌కే అధిష్ఠానం పెద్దపీట వేసింది. కేవలం ఒక పొలిటికల్ ప్యాషన్‌క్రమశిక్షణ, భావజాలం పట్ల అంకితభావంతో పనిచేసే సాధారణ కార్యకర్తకు కూడా నంబర్-1 స్థానాన్ని అధిష్ఠించే అవకాశం కల్పించడమే తమ శ్రేణుల బలం అని బీజేపీ మరోసారి రుజువు చేసింది.ఈ గ్రాస్‌రూట్ మోడల్ కు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీనే అతిపెద్ద ఉదాహరణ. గుజరాత్‌లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా, సాదాసీదా కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎదిగిన విధానం బీజేపీ సిద్ధాంతానికి నిలువెత్తు సాక్ష్యం. తాజాగా పార్టీ అత్యున్నత అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నితిన్ నబీన్ ప్రయాణం కూడా ఇందుకు భిన్నమైనది కాదు. యువజన మోర్చా స్థాయి నుంచి సుదీర్ఘకాలం పాటు క్షేత్రస్థాయిలో చెమటోడ్చి, కష్టపడి పనిచేసిన నైపుణ్యాన్ని గుర్తించే పార్టీ జాతీయ నాయకత్వ పగ్గాలను ఆయనకు అప్పగించింది.కొత్త జాతీయ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఎంపికైన రామ్ మాధవ్ , ఆల్ సెల్స్ కో కన్వీనర్‌గా స్థానం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతల ప్రయాణం ఆర్ఎస్ఎస్, ఏబీవీపీల పునాదుల మీదే సాగింది. రామ్ మాధవ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో క్షేత్రస్థాయి స్వయంసేవక్‌గా పొలిటికల్ డిప్లొమసీని, సిద్ధాంత పటిష్టతను నేర్చుకుని బీజేపీ జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారారు. అలాగే ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి విభాగమైన ఏబీవీపీ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి చేరుకున్నారు. ఇవి కేవలం ఉద్యోగ బాధ్యతలు కావు, సిద్ధాంతం పట్ల ఉండే 'ప్యాషన్'.అధికార మార్పిడి , పదవుల పంపకంలో వారసత్వ రాజకీయాల ను పూర్తిగా పక్కనపెట్టడం బీజేపీకి సంస్థాగతంగా కొన్ని ప్రధాన ప్రయోజనాలను తెచ్చిపెడుతోంది. ఏ మూలన ఉన్న సాధారణ శ్రేణి నేతలకైనా, నేను కూడా రేపు జాతీయ స్థాయి నేతను కాగలను అనే ఆశ, ఉత్సాహం నిరంతరం పని చేసేలా ప్రేరేపిస్తాయి. పక్షపాతం లేకుండా పనితీరు, ఫలితాలే ప్రాతిపదికగా ప్రమోషన్లు ఇవ్వడం వల్ల పార్టీ నడిపించే వ్యూహకర్తలకు క్షేత్రస్థాయి సమర్థత దక్కుతుంది. ప్రత్యర్థి పార్టీలలో నడుస్తున్న కుటుంబ పాలన ను నిలదీసే నైతిక బలం ఒక్క బీజేపీకే సాధ్యమవుతుంది. ఈ గ్రాస్‌రూట్ నాయకత్వ నమూనాలో కొన్ని అంతర్గత సవాళ్లు కూడా లేకపోలేదు. క్షేత్రస్థాయి నుంచి కష్టపడి వచ్చిన నేతలకు సిద్ధాంతపరమైన నిబద్ధత ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో విభిన్న సామాజిక సమీకరణాలను, గ్లామరస్ పాపులిజమ్‌ను తట్టుకుని ఓట్లుగా మలచడం ఒక్కోసారి క్లిష్టంగా మారుతుంది. అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చే మాస్ లీడర్లకు, కింది స్థాయి నుంచి ఎదిగిన ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న 'ఆర్గనైజేషనల్' నేతలకు మధ్య సమన్వయం కుదర్చడం జాతీయ నాయకత్వానికి పెద్ద సవాలుగా మారుతుంటుంది. బీజేపీ నిలకడగా విజయం సాధించడానికి, ఇతర ప్రాంతీయ పార్టీల వలె ఏ ఒక్క కుటుంబం చేతిలో చిక్కుకోకుండా ఉండటానికి ఈ బాటమ్-టు-టాప్ విధానమే మూలస్తంభం. రాజకీయాన్ని వ్యాపారంగా కాకుండా ఒక బాధ్యతగా, ప్యాషన్‌గా భావించి రూట్ లెవెల్ నుంచి కష్టపడే వారికి బీజేపీలో ఎల్లప్పుడూ ప్రాధాన్యత దక్కుతుందనే సందేశాన్ని సరికొత్త జాతీయ కార్యవర్గ ఎంపిక మరోసారి స్పష్టంగా చాటిచెప్పింది.

# నాసిక్, సూరత్ తర్వాత రంగారెడ్డి..

హైదరాబాద్, : ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న ప్రాంతాల్లో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చోటు దక్కింది. జైపూర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్‌తో పాటు రంగారెడ్డి తన ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నట్లు 'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్' తాజా నివేదిక వెల్లడించింది. దేశ ఆర్థిక వృద్ధి ఇక సంప్రదాయ మెట్రో నగరాలకే పరిమితం కాకుండా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోందని తెలిపింది.'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ సిటీ వైటాలిటీ ఇండెక్స్' ప్రకారం దేశంలో అత్యంత ఆర్థికంగా కీలకమైన మెట్రో నగరంగా పుణె నిలిచింది. ఐటీ సేవలు, అధునాతన తయారీ, ఆటోమొబైల్, విద్య, ఆవిష్కరణ ఆధారిత కార్యకలాపాలు పుణెకు కలిసొచ్చాయి. అహ్మదాబాద్ రెండో స్థానంలో నిలిచింది. మెట్రో నగరాల్లో ఆర్థిక వృద్ధి వేగం విషయంలో కోల్‌కతా ముందుంది.ఏప్రిల్-జూన్ 2026 కాలానికి రూపొందించిన సూచీలో దేశవ్యాప్తంగా 800కుపైగా జిల్లాలను పరిశీలించారు. ఉపగ్రహ ఆధారిత భౌగోళిక పరిశీలన డేటాతో పాటు ఆర్థిక సూచీలను ఇందుకు ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో సౌత్ 24 పరగణాస్ అగ్రస్థానంలో నిలిచింది. నార్త్ 24 పరగణాస్, థానే తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జైపూర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్, రంగారెడ్డి ప్రాంతాలు కూడా తమ ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. గత దశాబ్దంలో దిమాపూర్, పంచమహల్స్, ఆనంద్, అయోధ్య, రాంపూర్, బస్తీ, షామ్లీ, బౌధ్, ఔరంగాబాద్, కోడెర్మా వంటి జిల్లాలు స్థిరమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేశాయి.దేశంలో పట్టణీకరణ మరింత విస్తృతంగా జరుగుతోందని నివేదిక పేర్కొంది. పెట్టుబడులు, వ్యాపారాలు, ప్రతిభావంతులైన మానవ వనరులు, మౌలిక వసతులు కొత్త నగరాల వైపు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపింది. భవిష్యత్ పెట్టుబడులకు ఈ కొత్త వృద్ధి మార్గాలు కీలకంగా మారనున్నాయని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ అభిప్రాయపడింది.

# కాంగ్రెస్‌లో కష్టమే.. వేరే పార్టీలు చేర్చుకోవు

వరంగల్ , : వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో మొదటినుంచీ దూకుడు వైఖరి ప్రదర్శించే మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కుటుంబం.. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపైనే నేరుగా బహిరంగ తిరుగుబాటు బావుటా ఎగురవేయడం తెలంగాణ కాంగ్రెస్‌లో పెను ముసలానికి దారితీసింది. పరకాల పర్యటనలో సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని సీఎం పిలుపునిచ్చిన వెంటనే.. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ సీఎం రేవంత్‌పై తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష ఆశీస్సులు, సంపూర్ణ రాజకీయ మద్దతు లేకుండా కేవలం ఒక కుమార్తెగా ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇంతటి తీవ్రస్థాయి వ్యాఖ్యలు చేయడం అసాధ్యమని, ఇది పూర్తిగా కొండా దంపతుల వ్యూహాత్మక రాజకీయమే. ఈ దూకుడు వెనుక ఉన్న ప్రధాన కారణం పరకాల నియోజకవర్గంలో తమ పట్టును, వచ్చే తరం రాజకీయ వారసత్వాన్ని కాపాడుకునే తాపత్రయమే. గతంలో కొండా మురళికి ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపిస్తూనే, తమ కుమార్తె సుస్మితను పరకాల నుంచి బరిలోకి దించాలన్న పట్టుదలతో కొండా కుటుంబం ఉంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం రేవూరి ప్రకాష్ రెడ్డికి పరోక్షంగా మద్దతు ప్రకటించడంతో కొండా వర్గంలో అభద్రతాభావం తారాస్థాయికి చేరింది. అధిష్ఠానాన్ని, సీఎంను తీవ్రస్థాయిలో బెదిరించి, ఒత్తిడి తీసుకురావడం ద్వారానే తమ రాజకీయ డిమాండ్లను సాధించుకోవచ్చనే పాత పంథానే వారు మళ్లీ నమ్ముకున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ తరహా దూకుడు రాజకీయాలు కొండా కుటుంబ రాజకీయ భవిష్యత్‌కు చేటు తెచ్చే ప్రమాదం ఉంది. గతంలో వైఎస్సార్ మరణానంతరం వైఎస్సార్‌సీపీలోకి వెళ్లడం, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి అనుభవించి అక్కడా కేసీఆర్‌పై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌కు రావడం వంటి వరుస పార్టీ మార్పిడుల చరిత్ర వారికి ఉంది.

# ఖరీఫ్ ధాన్యం సేకరణ, నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**- అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా - అక్టోబర్ మొదటి వారం నుండే కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడి**





**నిజామాబాద్, సెప్టెంబర్ 16 ( ప్రజాగళం ప్రతినిధి )** ఖరీఫ్ 2026-27 సీజన్ ధాన్యం సేకరణకు, సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో, తహసీల్దార్లతో కలెక్టర్ ఖరీఫ్ ధాన్యం సేకరణ అంశంపై సమీక్ష జరిపారు. ఈసారి జిల్లాలో 4.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఇందులో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఈసారి అన్ని ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా 736 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. గత రబీలో 660 కేంద్రాలు కొనసాగగా, ఈసారి అదనంగా 76 కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం దిగుబడులు చేతికి అందనున్న దృష్ట్యా, అక్టోబర్ మొదటి వారం నుండే రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. గన్నీ బస్తాలు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు, టార్పాలిన్లు సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. తగిన సదుపాయాలు సమకూర్చుకుని ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసిన తరువాతనే ట్యాబ్ అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఈసారి రైస్ మిల్లులకు పంపే అవకాశం లేనందున ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులు, అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్ లు, ప్రైవేట్ గిడ్డంగులను ధాన్యం నిల్వ కోసం క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా ధాన్యం నిల్వ చేసే విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో ధాన్యం భద్రపర్చేందుకు వీలుగా మూతపడిన రైస్ మిల్లులు, పరిశ్రమలతో పాటు ఫంక్షన్ హాళ్లు, అనువైన ఖాళీ స్థలాలను కూడా గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మంజూరు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ....



**ఎడపల్లి,సెప్టెంబర్ 16:** (ప్రజా గళం)ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజా ప్రతినిధులు పంపిణి చేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు,బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి .సుదర్శన్ రెడ్డి సహకారంతో,ఎడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ సహాయంతో అంబం(వై)గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయటం జరిగింది అని ఉపసర్పంచ్ కొండెంగల కాకయ్య తెలిపారు.గ్రామానికి చెందిన లబ్ధి దారులు బోయి అబ్బవ్వకు 45000 రూపాయలు,బోయి అబ్బయ్యకు 17000 వేల రూపాయలు,కొండేంగల సాయవ్వ కు 25000 వేలు,సున్నం మాధు రిమాకు 23000 వేల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయినట్లు ఉపసర్పంచ్ కాకయ్య చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కంకెల్లి గంగా ధర్,పిస్క గంగప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ సున్నం ఒడ్డెన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబరి గంగా ధర్,గోపరి సుమన్,గోనె భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మిల్లింగ్ ప్రారంభించి ప్రభుత్వానికి రైస్ సప్లై చేయాలి....

**- ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు డిమాండ్....పేదలకు అందించే బియ్యం,రైస్ మిల్లర్ల చర్యల వల్ల నష్టపోతారు...శ్రీనివా స్ రావు వెల్లడి....మిల్లర్లు మొండిగా వ్యవహరిస్తే చర్యల కోసం,రైతులతో మిల్లుల ముందు ధర్నా చేస్తాం....పులి శ్రీనివాస్ రావు హెచ్చరిక...**



**ఎడపల్లి,సెప్టెంబర్ 16:** (ప్రజా గళం)జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో ఉన్న రైస్ మిల్లర్లకు రిక్వెస్ట్ అనుకోండి,లేదా హెచ్చరిక అనుకోండి తాను రైతుల తరపున మాట్లాడుతున్నానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రభుత్వం,2390 రూపాయలు మద్దతు ధర,చెల్లించి, 500 రూపాయలు బోనస్ ఇచ్చి,ప్రభుత్వం మిల్లర్లకు సప్లై చేస్తున్న ధాన్యాన్ని కొందరు మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారు అని విమర్శించారు.ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ..మిల్లర్లకు సప్లై చేసిన ధాన్యాన్ని మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారని,ఇది సరైన చర్య కాదని అన్నారు.వందలో 20 -30 శాతం మంది కోట్ల రూపా యలు ఆశించడం జరుగుతుంది అని ఆరోపించారు. తద్వారా నిజాయితీ ఉన్న రైస్ మిల్లర్లకు కూడా చాలా దెబ్బ తగులుతుందని అన్నా రు.వీటికున్నటువంటి యాజమాన్యం మిమ్ములను కొన్ని రోజుల వరకు రైస్ మిల్లులు బంద్ చేయమని, కొన్నిరోజుల వరకు రైస్ మిల్లులు ఓపెన్ చేయవద్దని సూచనలు వచ్చినట్లు తమకు తెలిసిందని అన్నారు. కాగా ఇప్పుడున్న పరిస్థితుల్లో సివిల్ సప్లై ద్వారా,పౌర సరఫరాల శాఖ ద్వారా పేదలకు ఇవ్వవలసిన బియ్యం కొదవపడుతుంది అని అయన తెలిపారు.నిజామాబా ద్ జిల్లా రాష్ట్రానికి ధాన్యగారంగా పేరు గాంచిందని స్పష్టం చేశారు.జిల్లా నుంచే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కు సివిల్ సప్లై ద్వారా రైస్ తీసుకెళ్లడం జరుగుతుంది అని పులి శ్రీనివాస రావు తెలిపారు.ఈ సందర్భంగా రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు బియ్యం పంపిణి చేయడం జరుగుతుంది అని అయన అన్నారు.అట్లాం టి పరిస్థితుల్లో ఇక్కడ ఉ న్న రైస్ మిల్లర్లు సహకరించక పోవడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా రైస్ మిల్లర్లకు 48 గంటలు సమయం ఇస్తున్నా మని,ఆ సమయంలో రైస్ మిల్లర్లు 48 గంటల్లో మిల్లింగ్ చేసి ఎఫ్ సిఐ కి రైస్ సప్లై చేయాలని అయన కోరారు. అట్ల జరగని పక్షంలో రైతాంగాన్ని ఏకం చేసి మిల్లర్లపై చర్యలకు పూనుకున వలసివస్తుంది అని,రైస్ మిల్లర్ల ముందు ధర్నా సైతం చేయవలసి వస్తుంది అని పులి శ్రీనివాస్ రావు హెచ్చరించారు.అలాగే ఎడపల్లి మండ లంలో ఇంతో అంతో కొంత మంచి రైస్ మిల్లులు ఉన్న ప్పటికీ కూడా,కొంత మంది చేసినటువంటి తప్పుడు చర్యల వలన మీపై కూడా చర్యలు తీసుకోవల్సి వస్తుం ది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివా స్ రావు స్పష్టం చేశా రు.రైస్ మిల్లుల ముందు ధర్నా చేసే పరిస్థితి రాకుండా మిల్లులు తక్షణమే మిల్లింగ్ ప్రారంభించి ఎఫ్ సిఐ కి బియ్యం సప్లై చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం,ఆత్మ చైర్మన్ కృష్ణరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,అలాగే శివరాం ప్రసాద్,పురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి పాలన అంశాలపై శిక్షణ



**నిజామాబాద్,సెప్టెంబర్ 16,ప్రజాగళం:**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని వైద్య సిబ్బంది మరియు పిహెచ్సి మినిస్ట్రీయల్ సిబ్బందికి డ్రాఫ్టింగ్ మరియు పాలన పరమైన అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మేడం గారు తెలియజేశారు. వైద్య సిబ్బంది పాలనా పరమైన అంశాల్లో, డ్రాఫ్టింగ్, ప్రొసీడింగ్స్, లెటర్ రైటింగ్ ,లీవ్స్ రూల్స్, ఆఫీస్ సభార్డినేట్ రూల్స్, మెమో,షో కాజ్ నోటీసు ఇవ్వడం, ఆర్ టి ఐ కేసెస్ ,కోర్టు కేసెస్ డీల్ చేయడం మొదలగు అన్ని అంశాలపై రిటైర్డ్ కార్మిక అధికారి యోహాన్ గారు శిక్షణ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అడిగిన సందేహాలకు జవాబులు ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ ఏవో సుమంత్ కుమార్, ఎస్ ఓ రాజేశ్వర్ సూపరిండెంట్లు వినయ్ కుమార్, షకీల్, వెంకటేశ్వర్లు, సందీప్ కార్యాలయ సిబ్బంది మరియువివిధ పిహెచ్సి ల మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి

**- కలెక్టర్ భవేష్ మిశ్రా**





**నిజామాబాద్, సెప్టెంబర్ 16 ( ప్రజాగళం ప్రతినిధి)** భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన అన్ని మండలాల తహసిల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూ ఈ నెలాఖరులోగా అన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ గడువు విధించారు. జూలై 31లోపు వచ్చిన అర్జీలలో ఏ ఒక్కటి కూడా పెండింగ్ లో ఉ ఒడకూడదని అన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీక రించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం, తిరస్కరణ విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అర్హత కలిగిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని, ఇసుక కేటాయింపులో అక్రమాలకు తావు లేకుండా, మధ్య దళారుల ప్రమేయం లేకుండా గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులను క్షేత్రస్థాయిలో సంప్రదించి, వారికి నిర్ణీత ధరకే ఇసుక కేటాయింపులు జరుగుతు న్నాయా, లేదా అని ఆరా తీయాలన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్ళను కేటాయించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న కియా కార్ల కు ఆదరణ

**- సన్ రైజ్ కియా షోరూంలో సోరేంటో కారును ప్రారంభించిన మహ్మద్ అలీ షబ్బీర్.**



**నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్ 16 (ప్రజాగళం )**తెలంగాణ రాష్ట్రంలో కియా కార్లకు ఆదరణ పెరుగుతుందని ప్రభుత్వ సలహాదారు మమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. వారి సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం ఎంతో అభినందనీయమని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.నిజామాబాద్ జిల్లా బర్దిపూర్ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన సోరేంటో కారును సన్ రైజ్ కియా షోరూంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీషబ్బీర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథికి షోరూం చైర్మన్ పోచారం సురేందర్ రెడ్డి, షోరూం సిబ్బంది ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సోరేంటో కారును మహ్మద్ అలీ షబ్బీర్ లాంఛనంగా ప్రారంభిస్తూ ప్రసంగించారు. ప్రస్తుతం మార్కెట్లో సరికొత్తగా కార్లు వస్తున్నాయని కియా షోరూంలో సోరేంటో కారు అత్యధునిక సౌకర్యాలతో రావడం శుభ పరిణామం అన్నారు. కియా షోరూం యజమాని పోచారం సురేందర్ రెడ్డి సారథ్యంలో మంచిర్యాల్, అదిలాబాద్,కామారెడ్డి, తదితర ప్రాంతాల్లో షోరూమ్ లు విజయవంతంగా నడుస్తున్నాయని ఈ సందర్భంగా యజమాన్యాన్ని అభినందించారు. కియా షోరూమ్ యజమాని పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, కియా కంపెనీ కొత్త టెక్నాలజీ తో తీసుకువస్తున్న కార్లను మా షో రూమ్ లో ఘనంగా ప్రారంభోత్సవం చేసి కస్టమర్లకు అందించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా మొదటి కారు ను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిన ప్రముఖ వైద్యులు రమణేశ్వరరావును ముఖ్య అతిథి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కే.నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, కియా మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ గౌడ్, సేల్స్ అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, సేల్స్ మేనేజర్ రాయుడు బాబు, నిజామాబాద్ కియా షోరూం జనరల్ మేనేజర్ యెండల సతీష్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో పీఎం-కుసుమ్-ఏ పథకం కింద 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం....

**- నిజామా బాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్,పి.వి.రాజేశ్వర్ రావు వెల్లడి....**





**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 16:** (ప్రజా గళం)టీజీఎన్పీడీసీఎల్ నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ పరిధిలోని బోధన్ టౌన్-2 సెక్షన్‌లో చెక్కి గ్రామంలో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల పీఎం-కుసుమ్-ఏ సౌర విద్యుత్ ప్లాంట్ విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధా నమై సాంకేతికంగా ఛార్జ్ చేశామని నిజామా బాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్(ఎస్ ఈ),పి.వి.రాజేశ్వర్ రావు తెలిపారు.బోధన్ పట్టణంలోని చెక్కి గ్రామంలో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల పీఎం-కుసుమ్-ఏ సౌర విద్యుత్ ప్లాంట్ ను బుధవారం గ్రిడ్‌కు అనుసంధానమై సాంకేతికంగా ఛార్జ్ చేసి ప్రారంభించడం జరిగింది అని ఎస్.ఈ.రాజేశ్వర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..పునరుత్పాదక ఇంధన వనరు లను ప్రోత్సహించడంతో పాటు,సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఈ ప్లాంట్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు.స్వచ్ఛమైన ఇంధనం,సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్పీడీసీ ఎల్ ముందుకు వెళ్తుందని ఎస్ఈ అన్నారు.ఈ కార్య క్రమంలో డిఈ,ఎంఆర్ టి,టెక్నికల్,వెంకటరమణ, బోధన్ డిఈ.మొహమ్మద్ ముక్తార్,బోధన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె.నగేష్ కుమార్,ఎడిఈ.హెచ్ టి మీటర్స్ బాలచందర్, బోధన్ టౌన్ -2 సెక్షన్ ఎఈ. కళ్యాణ్,సోలార్ ప్లాంట్ రైతు సత్యశ్రీ రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలి

**- కలెక్టర్ భవేష్ మిశ్రా**



**నిజామాబాద్ సెప్టెంబర్ 16 ( ప్రజా గళం ప్రతినిధి )**జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ స్థలంలో నిర్మిస్తున్నకళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం ఆయన ఆడిటోరియం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేడుకల కోసం అధునాతన సదుపాయాలతో గ్రౌండ్ ఫ్లోర్ సహా ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భవన సముదాయం పనుల వివరాల గురించి ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదిక, రెండు బ్యాంకెట్ హాల్స్, సుమారు 1400 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఫ్రేమ్ వర్క్ పూర్తయినందున మిగతా పనులను కూడా వేగవంతంగా జరిపించాలని కలెక్టర్ సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలో సరైన వేదికలు లేనందున కళాభారతి ఆడిటోరియం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు.

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలాల పరిశీలన.**

అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం పరిశీలించారు. గుండారం గ్రామంతో పాటు, నాగారం నందిగుట్ట ప్రాంతాల్లోని స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రవీణ్, రెవెన్యూ శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com